

› 7

ఎన్‌హెచ్చార్సీ చైర్మన్‌గా రామసుబ్రమణియన్

సుప్రీంకోర్టు జడ్జిగా గతంలో సేవలు

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



మావోయిస్టు నేత బల్మూరి అరెస్ట్

40 ఏండ్ల ఉద్యమ ప్రస్థానానికి తెర

ప్రభాకర్‌రావుపై 25 లక్షల రివార్డు

ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా అడవుల్లో పట్టుకున్న పోలీసులు


› 10

మంగళవారం TUESDAY 24.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 179 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

మంగళవారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 5-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: నవమి రాత్రి 7-53 వరకు. నక్షత్రం: హస్త పగలు 12-17 వరకు. వర్జ్యం: రాత్రి 9-19 నుంచి రాత్రి 11-09 వరకు. రాహుకాలం: పగలు 3-01 నుంచి సాయంత్రం 4-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-56 నుంచి ఉదయం 9-40 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-58 నుంచి రాత్రి 11-50 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ ఇక లేరు

దిగంతాలకు సమాంతర సినీమాంత్రికుడు

14.12.1934 - 23.12.2024

› 12

- కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ముంబైలో తుదిశ్వాస
- హైదరాబాద్‌లో జననం.. పన్నెండో ఏటనే సినీప్రస్థానానికి బాటలు
- భారతీయ చలనచిత్రానికి ప్రపంచ ఖ్యాతి తెచ్చిన దిగ్దర్శకుడు
- వ్యథార్థ జీవిత యదార్థ గాథలు సినిమాలుగా దృశ్యమానం
- పద్మశ్రీ, పద్మభూషణ్, ఫాల్కే అవార్డులతో గౌరవించిన కేంద్రం
- మృతిపై పలువురు సినీ, రాజకీయరంగ ప్రముఖుల సంతాపం

*సామాజిక విషయాలే కథాంశాలుగా ఆయన చిత్రసీమను మథించాడు. భారతీయ సమాంతర సినిమా అంకురాలను సృజించాడు. ఆర్ద్రత, కళాత్మకత కలగలిపి దృశ్యకావ్యాలుగా తెరపట్టాడు. అథోజగత్ సహోదరులను అనుగ్రహించాడు. వెండితెరపై శ్వేతవిప్లవ పాలనురుగుల్ని పారించిన ఆ కడక్ హైదరాబాదీ.. బెనెగెల్ల శ్యామ్‌రావు ఉరఫ్ శ్యామ్ బెనెగల్.*

భారతీయ సినిమా దర్శక దిగ్గజం, సమాంతర సినీ వైతాళికుడు శ్యామ్ బెనెగల్ తన 90వ ఏట కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం ముంబైలో తుదిశ్వాస విడిచారు. సమాంతర సినిమాకు ప్రాణం పోసిన ఆయన.. దానిని ప్రపంచస్థాయిలో నిలిపారు. అంకుర్‌తో మొదలై 7 దశాబ్దాలపాటు విలక్షణ సినిమాలు, డాక్యుమెంటరీలతో భారతీయ చిత్రసీమలో అజరామరంగా నిలిచిపోయారు. శ్యామ్ బెనెగల్ మృతిపై పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు.

## పాత వీఆర్వోలకు మళ్లీ పిలుపు

- వీఆర్వోల నియామక ప్రక్రియ షురూ
- పూర్వ వీఆర్వో,వీఆర్‌ఏల నుంచి ఆప్షన్లు
- సర్వేయర్ల నియామకంపైనా దృష్టి
- కొత్త వ్యవస్థ సర్వీస్ రూల్స్‌పై అస్పష్టత
- తర్జనభర్జన పడుతున్న ఉద్యోగులు

హైదరాబాద్, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): గ్రామాల్లోకి మళ్లీ వీఆర్వోలు రానున్నారు. ఇటీవల అసెంబ్లీ ఆమోదించిన భూ భారతి బిల్లులలో కొత్తగా గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు తెలిపిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రభుత్వం మళ్లీ వీఆర్వో వ్యవస్థను అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. గ్రామాల్లో పనిచేసేందుకు రెవెన్యూ అధికారుల నియామకానికి కసరత్తు మొదలుపెట్టింది. సర్వేయర్ల › 2వ పేజీలో



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఉరికంబంపైకి నెడుతున్నదని విమర్శిస్తూ ఆదిలాబాద్ జిల్లా ముక్రా(కే) గ్రామస్థుల నిరసన

## కోటి ఎకరాలకు కోత!

**యాసంగిలో పంట వేయని భూములకు రైతు భరోసా బంద్!!**



- శాసనసభకు మంత్రి తుమ్మల ఇచ్చిన నివేదికలో స్పష్టీకరణ
- రబీలో పంటలు వేయని భూములు బంజరుగానే పరిగణన
- ఆ భూములకు రైతుభరోసా బంద్ చేసే యోచనలో సర్కారు
- వానకాలంలో సాగైనా.. యాసంగిలో లేకుంటే అంతే సంగతి
- పత్తి, కంది, మక్క, వరి చేనులకు పెట్టుబడి సాయం లేనట్టేనా?
- వేసవిలో నీటికొరతతో సహజంగానే సాగు విస్తీర్ణంలో తగ్గుదల
- ఈ నెపంతో ఆ భూములకు రైతుభరోసా కోతకు కత్తెర్లు సిద్ధం
- పంట వేయని భూములు పనికిరావా?.. ప్రశ్నిస్తున్న రైతులు

హైదరాబాద్, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): వానకాలంలో సాగు చేసిన ప్రతి ఎకరా భూమినీ యాసంగిలోనూ సాగు చేయడం సాధ్యమేనా? యాసంగిలో పంటలు సాగు చేయనంత మాత్రాన ఆ భూమి పనికిరాని భూమి అవుతుందా? కాంగ్రెస్ సర్కార్ మాత్రం.. వానకాలంలో పంటలు సాగై.. నీళ్ల కొరతతో యాసంగిలో సాగు చేయని భూములను పనికిరాని భూముల కింద జమ కడుతున్నది. ఈ భూములను రాళ్లు, రప్పలు, కొండల కింద చూపుతూ రైతు భరోసాకు ఎగనామం పెట్టేందుకు సిద్ధమవుతున్నది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల శాసన సభకు అందించిన వివరాల్లో యాసంగిలో పంటలు వేయని భూములను సాగులో లేని భూముల కింద చూపించడమే ఇందుకు నిదర్శనం. ఈ భూములకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు వృథా అని, ఆయా భూములకు రైతుబంధు ఇచ్చి రూ.21 వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసిందంటూ కాంగ్రెస్ సర్కార్ గుండెలు బాదుకుంటున్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలకు కూడా పెట్టుబడి సాయం ఇచ్చి రూ. 21 వేల కోట్ల › 2వ పేజీలో

## నో డిటెన్షన్ విధానం రద్దు

- 5, 8 తరగతులకు ఉత్తీర్ణత తప్పనిసరి
- ఫెయిలైతే 2 నెలల్లో మరోసారి పరీక్షలు
- ఆ పరీక్షల్లో పాస్ అయితేనే పై తరగతులకు.. లేదంటే, అదే తరగతి మళ్లీ చదవాల్సిందే
- కేంద్రం కీలక నిర్ణయం.. గెజిట్ విడుదల
- కేంద్రం పరిధిలోని 3 వేల బడుల్లో అమలు
- ఇప్పటికే 'నో డిటెన్షన్' విధానాన్ని రద్దు చేసిన 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు
- తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్న 'నో డిటెన్షన్'

*పాఠశాల విద్యపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. కేంద్రం పరిధిలోని కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక పాఠశాలల్లో 'నో డిటెన్షన్' విధానాన్ని రద్దు చేసింది. ఇక నుంచి విద్యార్థులు 5, 8వ తరగతుల వార్షిక పరీక్షల్లో పాసైతేనే పై తరగతులకు వెళ్లే వీలుంటుంది. ఫెయిలైతే రెండు నెలల్లోగా మళ్లీ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాలి. అప్పుడూ ఫెయిలైతే చదివిన తరగతే మరోసారి చదవాల్సి ఉంటుంది.*

› 7



హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద సమగ్ర శిక్షా నిరసనదీక్ష వద్ద ఉద్యోగులతో కలిసి చాయ్ తాగుతున్న హరీశ్, ఎర్రబెల్లి తదితరులు

## ఒర్రుడే తప్ప ఓదార్పేది?

**అబద్ధాలతో ఊదరగొట్టుడు.. అడిగితే అదరగొట్టుడు.. ప్రశ్నిస్తే పగబట్టుడు**

**రేవంత్‌రెడ్డీ.. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీనైనా నెరవేర్చినవా?: హరీశ్‌రావు**

- సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను చాయ్ తాగినంత సేపట్ల తీరుస్తనని అన్నవ్
- ఇంకా నీకు చాయ్ తాగేంత టైం దొరుకుతలేదా?
- ఆ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తనన్న నీ హామీ ఏడాది నుంచి నీటిమూట లెక్కనే మిగిలిపోయింది
- రుణమాఫీ కాలేదని చూపిస్తే ముక్కు నేలకు రాస్తవా?
- నీ పాలనలో రాష్ట్రంలో శాంతి లేదు, భద్రత లేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు
- సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం › 3

*సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని మాటిచ్చినవ్. ఏడాది నుంచి అది నీటి మూటగానే మిగిలిపోయింది. రేవంత్‌రెడ్డీ.. నీది నోరా? మోరా? అబద్ధాలతో పబ్బం గడుపుడు తప్ప ఏడాదిలో ఏ ఒక్క హామీ అయినా నెరవేర్చినవా? సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెతో కొన్ని రోజులుగా విద్యార్థులు రోడ్డుపై పడ్డా నీకు దున్నపోతు మీద వానపడ్డట్టే ఉన్నది. కనీసం వారిని పిలిచి మాట్లాడే సోయిలేదా?*

*- హరీశ్‌రావు*



### రుణమాఫీ చెయ్యలే..!

- గ్యారెంటీలన్నరు.. 2500, తులం బంగారం ఇయ్యలే
- అదేమని అడిగితే ఉల్టా కేసులు పెడుతున్నరు
- మాజీమంత్రి సబిత ఎదుట రైతుల మొర
- తుమ్మలూరులో రోడ్డు పనుల పరిశీలన

› 2



### అల్లు అర్జున్‌కు నోటీసులు

**నేడు విచారణకు రావాలన్న పోలీసులు**

**శ్రీతేజకు మైత్రి మూవీస్ సాయం** › 10



### సింగరేణిలో సత్తాచాటిన టీబీజీకేఎస్

**క్రెడిట్ సొసైటీ డైరెక్టర్‌గా వేముల శైలేశ్ కిరణ్**


**59 ఓట్లలో 49 కైవసం** › 3

## భూమి పోయింది.. బోర్డు మిగిలింది

జాగ కబ్జాకు గురైనా సర్కారుదేనని బోర్డు

- బంజారాహిల్స్ రోడ్-10 లోని స్థలం తమదేనంటూ ప్రభుత్వం హెచ్చరిక బోర్డులు
- గేటు తీసి చూస్తే లోపలంతా ఆక్రమణలే
- కబ్జాస్థలం వైపు ఎవరూ రాకుండా ప్రైవేటు వ్యక్తుల పహారా, వేటకుక్కల మోహరింపు
- తమ పేర్లతోనూ బాజాప్తా కబ్జాదార్ల బోర్డులు

› 11






# కూలికి వెళ్లడమే నేరమా..?

- పనికి వెళ్లిన తమను ఎస్సై చితకబాదాడని గిరిజన కూలీల ఆరోపణ
- న్యాయం కోసం నేషనల్ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించిన బాధితులు

నల్లబెల్లి, డిసెంబర్ 23 : పొట్టకూటి కోసం కూలి పనులకు వెళ్లిన ఇద్దరు గిరిజన యువకులను విచారణ పేరుతో ఠాణాకు రప్పించి ఎస్సై గోవర్ధన్ చితకబాదిన ఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలకేంద్రంలో వెలుగు చూసింది. బాధితుల కథనం ప్రకారం.. నల్లబెల్లి మండలం రుద్రగూడెంకు చెందిన వక్కల వెంకటేశ్ అదే గ్రామానికి చెందిన అబ్బు సంజీవరెడ్డి దగ్గర సర్వే నంబర్ 10/బీలోని 23 గుంటల భూమిని 2019లో కొనుగోలు చేశాడు. భూమిని చదను చేసి, అక్కరకు రాని చెట్లు, పొదలను తొలగించేందుకు గ్రామ పంచాయతీ నుంచి అనుమతి తీసుకున్నాడు. గ్రామానికి చెందిన గిరిజన యువకులు గుగులోత్ రాజు, గుగులోత్ రవి ఈ నెల 18న కూలీకి వెళ్లి ఆ చెట్లను తొలగించారు. ఇదే భూమిపై గ్రామానికి చెందిన తౌట్‌రెడ్డి రాజిరెడ్డికి, వెంకటేశ్‌కు మధ్య భూవివాదం ఉంది. దీంతో తన భూమిలో చెట్లను నరికి వేశారని వెంకటేశ్‌తోపాటు గిరిజన కూలీలపై రాజిరెడ్డి పోలీసులకు ఫిర్యాదుచేశారు. కూలీలను విచారణ పేరుతో ఎస్సై గోవర్ధన్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కులం పేరుతో దూషిస్తూ చితకబాదారు. తెల్లపేపర్‌పై ఇద్దరి సంతకాలు తీసుకొని, తాను ఎప్పుడు పిలిస్తే అప్పుడు పోలీస్‌స్టేషన్‌కు రావాలని హుకుం జారీ చేసి వదిలేశారు. బుక్కెడు బువ్వ కోసం పొట్ట చేత పట్టుకొని కూలి నులకు వెళ్లిన తమను ఎస్సై కులం పేరుతో దూషిస్తూ కొట్టడమేంటని కూలీలు ప్రశ్నిస్తున్నారు. న్యాయం కోసం నేషనల్ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు గిరిజన యువకులు తెలిపారు. ఈ విషయంపై వివరణ కోసం ప్రయత్నించగా ఎస్సై అందుబాటులోకి రాలేదు.







చెట్లు, పొదలు తొలగించేందుకు జీపీ నుంచి తీసుకున్న అనుమతి రశీదు